ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.01.2025 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు వివిధ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను అదనపు కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
2. ఎన్నికల హామీల మేరకు రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేశామని, సంక్రాంతి నాటికి రైతు భరోసా అమలులోకి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.
3. గ్రామీణ వికాస్ యోజన వోకల్ ఫర్ లోకల్ వంటి కేంద్ర పథకాల వల్ల చేతి వృత్తుల వారు స్వయం ఉపాధి పొందుతూ మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారని ఖాదీ గ్రామీణాభివృద్ధి కమిషన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ చెప్పారు.
4. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్ మెంట్ డబ్బులను వెంటనే అందజేయాలని విద్యాసంస్థల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

-----------------------------------

**గురుకులాలు-సీఎస్**

రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, ప్రభుత్వ వసతి గృహాలు, కేజీబీవీలలో విద్య,మౌలిక సదుపాయాల బాధ్యతలను జిల్లాల అదనపు కలెక్టర్లకు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని ఆ ఉత్తర్వుల్లో సూచించారు. పదిహేను రోజులకు ఒకసారి బస చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, గిరిజన ప్రాంతాల్లోని విద్యా సంస్థలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. బాలికల గురుకులాలను మహిళా అధికారులు సందర్శిస్తారు. నిరంతర తనిఖీలకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు నెలవారీగా నివేదికల అందు చేయాలని ఆ ఉత్తర్వులు పేర్కొన్నాయి.

**DESK**

------------------

**పొన్నం**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, సంక్రాంతికి రైతుభరోసా పథకాన్ని అమలు చేస్తామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రైతుభరోసాకు సంబంధించి మంత్రి వర్గ ఉప సంఘం ఈ రోజు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడలో ఈ ఉదయం మండల స్థాయి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని,అందుకు సంబంధించి సర్వే జరుగుతోందని, ఇళ్ల కేటాయింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని చెప్పారు.

**పీటీసీ...సిద్ధిపేట**

--------------------------

**ఉత్తమ్ కుమార్**

రాష్ట్రంలోని పేదలకు నెలకు ఆరు కిలలో వంతున సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన సన్నధాన్యానికి బోనస్ ను పూర్తిగా చెల్లించినట్లు నిన్న హూజర్ నగర్ లో తెలిపారు. గిడ్డంగుల్లో నిల్వ ఉండే ఆ ధాన్యాన్ని మర పట్టించి పంపిణీ చేస్తామని చెప్పారు. హూజూర్ నగరలో పేదలకు నిర్మాణంలో ఉన్న 2 వేల వంద ఇళ్లను రెండు నెలల్లో పూర్తవుతాయిన తెలిపారు.

**DESK**

------------------------

**జడ్జిలు..ఏపీ**

ఆంధ్రప్రదేశ్ లో పర్యటించే తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులను ముఖ్య అతిథులుగా పరిగణించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.సురేష్ కుమార్ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయమూర్తుల అధికార,అనధికార పర్యటనల్లో ప్రోటోకాల్ అమలు చేయాలని హైకోర్టు రిజిస్ట్రార్ ను ప్రభుత్వం ఆదేశించింది.

**DESK**

-------------------------

**ప్రధాని-ఏపీ**

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ  ఈ నెల 8వ తేదీన విశాఖపట్నం సందర్శిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో  బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అనకాపల్లి జిల్లా  అచ్యుతాపురంలో ఎన్టీపీసీ  నిర్మించే గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కు వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారు. జాతీయ రహదారుల ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు.

**DESK**

------------------------------

**హైడ్రా**

ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చిన తర్వాతే కూల్చివేతలు చేపట్టామని  హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.  ఖాజాగుడలో అక్రమ నిర్మాణాలు వెలిసినట్లు స్థానికులు ఇచ్చిన  ఫిర్యాదులపై తాము క్షేత్రస్థాయిలో పరిశీలించి కూల్చివేతల  సమాచారాన్ని ముందుగానే తెలియజేశామన్నారు. ఆ  నిర్మాణాలు  ఎఫ్‌టీఎల్ జోన్‌లో ఉన్నందున ఖాళీ చేయాలన్న తమ సూచనను  పాటించంలేదని తెలిపారు. ముందస్తు సమాచారం తరువాతే  భగీరథమ్మ,  తౌటోనికుంటల వద్ద కూల్చివేతలు చేపట్టినప్పటికీ తమ చర్యలపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని  రంగనాథ్ వివరించారు. హైడ్రాకు  న్యాయస్థానాలపై అత్యంత గౌరవం ఉందని తెలిపారు.

**పీటీసీ....హైదరాబాద్**

--------------------------

**ఎగ్జిబిషన్**

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో అఖిల భారత పారిశ్రామిక 84వ ప్రదర్శన –నుమాయిష్-రేపు ప్రారంభమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారు. ముందు నిర్ణయించిన ప్రకారం ఈ ప్రదర్శన నిన్ననే ప్రారంభం కావలసి ఉండగా, మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ సంతాప దినాలను పురస్కరించుకొని రేపటికి వాయిదా పడింది. ఈ ప్రదర్శనలో రెండు వేల స్టాళ్లు ఏర్పాటయ్యాయయని, టికెట్ రుసుంను 40 రూపాయల నుంచి 50 రూపాయలకు పెంచినట్లు నిర్వాహకులు తెలిపారు.

**DESK**

-----------------------------

**ఖాదీ**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామీణ వికాస్ యోజన, ఓకల్ ఫర్ లోకల్ లాంటి చర్యల వల్ల చేతివృత్తుల వారు స్వయం ఉపాధి పొందటంతో పాటు, పలువురికి ఉపాధి కల్పించే స్థాయికి అభివృద్ధి చెందుతున్నారని ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ అధ్యక్షులు మనోజ్ కుమార్ చెప్పారు. గత పదేళ్ళలో ఖాదీ, గ్రామోద్యోగ్ అమ్మకాలు మూడు రెట్లు పెరిగి లక్ష కోట్ల రూపాయిలను మించిందని చెప్పారు. హైదరాబాద్ లోని సూక్ష్మ, చిన్న మధ్యతరగతి పరిశ్రమల జాతీయ సంస్థలో ఏర్పాటు చేసిన 'ఖాదీ మహోత్సవ్' లో చేతివృత్తుల వారికి ఈ రోజు పరికరాలు అందజేశారు. ఈ సంతర్భంగా ఆయన మాట్లాడుతూ, చేతివృత్తుల వారి నైపుణ్యాలను పెంచేందుకు అవసరం అయిన అన్ని ఆధునిక పరికరాలనూ అందించేందుకు తమ సంస్థ కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు.

**(Soundbyte- Manoj Kumar)**

కమ్మరి చేతివృత్తులలో శిక్షణ పొందిన మంచిర్యాల్ జిల్లా కు చెందిన 40 మంది, వనపర్తి, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలకు చెందిన మరో 60 మందికీ 20 వేల రూపాయిల పైగా విలువ చేసే కమ్మరి సారెలను పంపిణీ చేశారు. జగిత్యాల జిల్లాకు చెందిన 20 మంది యువతకు 30 వేల రూపాయిల విలువ చేసే మొబైల్ రిపేరింగ్ పరికరాలను ఉచితంగా అందజేశారు. ఇలా ఉండగా, ఖాదీ ఇండియా కింద ఉచితంగా పరికరాలు అందుకున్న రాజేంద్రప్రసాద్ నాగపురి తాము పొందిన శిక్షణ తమ నైపుణ్యాలను ఎంతో మెరుగుపరిచిందనీ, పలువురికి ఉపాధి కల్పించగలుగుతున్నట్లు చెప్పారు.

**(Soundbyte - Rajendra Prasad & Jangamma)**

**MSL**

----------------------------

**ఎస్ హెచ్ ఆర్సీ**

హైదరాబాద్ సంధ్యా థియేటర్ ల తొక్కిసలాట ఘటనపై నాలుగా వారాల్లో సమగ్ర నివేదిక అందచేయాలని జాతీయమానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ను ఆదేశించింది.హైదరాబాద్ కు చెందిన న్యాయవాది ఒకరు చేసిన ఫిర్యాదు మేరకు మానవ హక్కుల కమిషన్ స్పందించి ఈ ఉత్తర్వులు జారీ చేసింది. బాధ్యులపై తీసుకోవాలని కూడా తెలిపింది. గత నెల 4వ తేదీ రాత్రి ఫుష్ప చిత్రం ప్రదర్శన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించగా, తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, తొక్కిసలాట ఘటనకు సంబంధించి చిత్రం నిర్మాతలను అరెస్టు చేయరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అయితే దర్యాప్తు కనసాగించివచ్చని పేర్కొంది.

**DESK**

-----------------------

**కాలేజీలు-బకాయిలు**

రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలకు,వృత్తి కళాశాలలకు మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పేరుకు పోయి ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడుతున్నాయని తెలంగాణ ఇంజినీరింగ్ మరియు ప్రొఫెషనల్ కాలేజీల యాజమాన్య సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. సమస్య పరిష్కారం కోసం విద్యా సంస్థలు చేపట్టిన బంద్ కు సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం సత్వరం స్పందించి బకాయిలను చెల్లించాలని సంగం అధ్యక్ష కార్యదర్శులు ఎన్. గౌతమ్ రావు, కె. సునీల్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు.

**PN**

------------------------

**పులి పట్టివేత**

ఆసిఫా జిల్లాలోని సిర్పూర్ రేంజ్ పరిధిలో ఇటుకల పహాడ్ ప్రాంతంలో ఇద్దరిపై దాడి చేసిన పెద్దపులిని మహారాష్ట్ర అటవీశాఖ అధికారులు పట్టుకొని పరీక్షల నిమిత్తం తడోబా అభయారణ్యానికి తరలించారు. మహారాష్ట్ర చంద్రాపూర్ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం గత 15 రోజులుగా అన్వేషించి మత్తు ఇచ్చి పులిని పట్టుకున్నారని జిల్లా అటవీశాఖాధికారి నీరజ్ కుమార్ తెలిపారు.

**పీటీసీ....ఆసిఫాబాద్**

----------------------------------

**రవాణా**

సంక్రాంతి పండుగ రద్దీని  దృష్టిలో పెట్టుకొని రైల్వే, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక సర్వీసులను నడపనున్నాయి.ఈనెల 9 నుంచి 12 మధ్య కాచిగూడ – కాకినాడ టౌన్, హైదరాబాద్ – కాకినాడ టౌన్ మధ్య రెండు వైపులా ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అందుకోసం రోజు ప్రారంభమవుతోంది.

**DESK**

----------------------------